01ATP22_01ATP22.qxd 21-08-2026 PM 10:40 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 22 ఆగస్టు 2026 పేజీలు : 04

బీసీల్లో అట్టడుగు వర్గానికి చెందిన నాకు అవకాశం ఇచ్చారు- రమాదేవి..

వడ్డెర్ల సమస్యలపై చట్ట సభలో వాణి వినిపిస్తానన్న రమాదేవి..

ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీలకు గజమాల వేస్తున్న దృశ్యం , ప్రజలకు అభివాదం చేస్తున్న నాయకులు

అనంతపురం క్రైమ్ ఆగస్ట్ 21 ప్రభాతవార్త

నూతన ఎమ్మెల్సీ వడ్డె దళవాయి రమాదేవికి అనంతపురం జిల్లాలో ఘన స్వాగతం లభించింది. ఎవరూ ఊహించని విధంగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ స్థానాన్ని దక్కించుకున్న రమాదేవి.. తొలిసారి జిల్లాకు వచ్చిన సందర్భంగా వడ్డెర్లు, బీసీలు, టీడీపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆమె ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా, కుటుంబ సభ్యులతో కలిసి గుత్తి లోని బాట్ల సుంకులమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అక్కడి నుంచి వడ్డెర్లు, బీసీ నేతలతో కలసి అనంతపురం నగరానికి వచ్చారు. తపోవనం వద్ద వడ్డెర్లు, బీసీలు భారీ గజమాలతో స్వాగతం చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో కలిసి నగరంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. సప్తగిరి సర్కిల్, టవర్ క్లాక్ మీదుగా ఎన్టీఆర్ విగ్రహం వరకు ర్యాలీ సాగింది. ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే, ఎంపీతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్సీ రమాదేవి మాట్లాడుతూ బీసీల్లో అట్టడుగున ఉన్న వడ్డెర కులానికి చెందిన నాకు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సామాన్య క్లస్టర్ ఇన్ ఛార్జిగా ఉన్న నాకు ఈ అవకాశం రావడంలో ఎమ్మెల్యే దగ్గుపాటి కృషి ఎంతో ఉందని.. ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటానన్నారు. నావడ్డెర కులస్థులు నావెన్నంటే ఉండి ప్రోత్సహించారని.. కచ్చితంగా వారి కోసం పని చేస్తానని ఆమె చెప్పారు. వారికి ఏ కష్టం ఆడబిడ్డగా ముందుంటానని.. చట్టసభలో మా వాణి వినిపిస్తానని చెప్పారు. మరోవైపు ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అనంతపురం ఆడబిడ్డకు ఎమ్మెల్సీగా అవకాశం రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. బీసీలంటే టీడీపీ.. టీడీపీ అంటే బీసీలన్నది మరోసారి నిరూపించారన్నారు. రమాదేవి గతంలో యూనిట్ ఇన్ ఛార్జిగా, అంగన్వాడీ సంఘం పార్లమెంట్ అధ్యక్షురాలిగా పని చేశారన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గవర్నర్ కోటాలో రెండు ఎమ్మెల్సీలు ఉంటే అందులో బీసీలకు ఒకరికి అవకాశం ఇచ్చారన్నారు. మొదటి నుంచి అనంతపురంపై ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకమైన అభిమానం ఉందన్నారు. అందులో భాగంగా ఈసారి బీసీ మహిళకు ఎమ్మెల్సీ అన్నది చిన్న విషయం కాదన్నారు. ఒక సామాన్య క్లస్టర్ ఇన్ ఛార్జి వడ్డెర కులానికి చెందిన మహిళకు పిలిచి అవకాశం ఇచ్చారన్నారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ వడ్డెర్లకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారన్నారు. ఇప్పటికే పట్టణాల్లో 33.33శాతం, గ్రామాల్లో 34శాతం స్థానిక సంస్థల్లో బీసీలకు అవకాశం కల్పించారన్నారు. మేమంతా ఐకమత్యంగా చట్టసభల్లో పని చేసి.. ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తామని ఎంపీ అంబికా తెలిపారు.

వెట్టిచాకిరీపై ఉక్కుపాదం

- బొగ్గు భట్టీలపై అధికారుల మెరుపు దాడులు
- బాధితులకు తక్షణ ఆర్థిక సాయం, వైద్యం, స్వగ్రామాలకు రవాణా

బొగ్గు బట్టీల వద్ద దాడులు నిర్వహించి బాధితులను సంరక్షిస్తున్న ఆర్డీవో, సిఐ తదితర అధికారులు

కొత్తచెరువు, ఆగస్టు 21, ప్రభాతవార్త

మహారాష్ట్రకు చెందిన గిరిజన పేద కార్మికులను అప్పుల నెపంతో శ్రీ సత్యసాయి జిల్లాకు అక్రమంగా రవాణా చేసి, బొగ్గు భట్టీల్లో బంధించి అమానుషంగా వెట్టిచాకిరీ చేయిస్తున్న అంతర్రాష్ట్ర రాకెట్‌ను శ్రీ సత్యసాయి జిల్లా యంత్రాంగం ధ్వంసం చేసింది. జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశాల మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ బృందాలు మెరుపు దాడులు నిర్వహించి, పసిపిల్లలతో సహా మొత్తం 40 మంది గిరిజన బాధితులను నరకం నుండి సురక్షితంగా రక్షించారు. అధికారులు అందించిన వివరాల మేరకు మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ జిల్లా, నిజాంపూర్ తాలూకా, ఆదివాసీవాడి (కోషింబాలే) గ్రామానికి చెందిన గిరిజన కుటుంబాల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వీరిని అక్రమంగా ఎక్కడ తరలించినట్లు తెలియజేశారు. మహారాష్ట్రకు చెందిన శ్రీకాంత్ జాన్జు కోలి అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదుపై జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తక్షణమే స్పందించారు. రెండు ఆర్‌డీఓ డివిజన్ల పరిధిలో ప్రత్యేక బలగాలు విడిపోయి ఏకకాలంలో తనిఖీలు నిర్వహించారు. పుట్టపర్తి ఆర్‌డీఓ పి. సువర్ణ నేతృత్వంలో కొత్తచెరువు మండలం, తలమర్ల కొడప గాని పల్లి గ్రామాల సమీపంలో బొగ్గు తయారీ స్థావరంపై దాడి చేసి దార్శన్ జాధవ్ (30), మంజుల (23), కార్తికి (4 నెలలు), నికిత (8 ఏళ్ళు) అనే బాధితులను కాపాడారు. అలాగే పెనుకొండ ఆర్‌డీఓ ఆనంద కుమార్ సారథ్యంలో గోరంట్ల మండలం చింతలపల్లి, ముతరాయని తండా (వానవోలు పంచాయ తీ), పులేరు రోడ్డు వద్ద దాడులు నిర్వహించి 36 మందిని రక్షించారు. బాధితుల్లో 4 నెలల పసిపాప నుంచి 63ఏళ్ల వృద్ధుల వరకు ఉన్నారు. భట్టీల్లో నరకయాతన అహ్మద్‌నగర్ జిల్లాకు చెందిన ప్రధాన కాంట్రాక్టర్ రమేష్ తారు రాథోడ్, ఆష్టి తాలూకాకు చెందిన ఏజెంట్/మధ్యవర్తి ప్రకాష్ దేవిచంద్ రాథోడ్‌లు అప్పుల పేరుతో ఈ పేద కుటుం బాలను మోసగించినట్లు తెలియజేశారు. తాగునీరు, విద్యుత్, శౌచాలయాలులేని అపరి శుభ్ర తాత్కాలిక గుడారాల్లో వీరిని బంధించి, నల్లటి దట్టమైన పొగ, తీవ్రమైన వేడి ఉండే బొగ్గు భట్టీల్లో రాత్రింబవళ్ళు కనీస విశ్రాంతి లేకుండా పని చేయిస్తూ, పైసా కూలీ ఇవ్వకుండా బాండెడ్ లేబర్‌గా మార్చేసినట్లు తెలిపారు. "మాఅజ్ఞానాన్ని, పేదరికాన్ని ఆసరాగా చేసుకుని మా బతుకులను చీకటి కొట్టులోకి నెట్టారు. కలెక్టర్ సార్, అధికారులు రాకపోయి ఉంటే మేం ఇక్కడే ప్రాణాలు వదిలేవాళ్ళం" అని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. వెట్టిచాకిరీ నిరోధక చట్టం 1976 కింద బాధితులందరికీ ఆర్‌డీఓలు అధికారికంగా ఖిరిలీజ్ సర్టిఫికెట్లుఖి పంపిణీ చేశారు. కాంట్రాక్టర్లు వీరిపై మోపిన అక్రమ రుణాలను పూర్తిగా రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. బాధితులకు తక్షణమే భోజనం, రక్షణ కల్పించి, మెడికల్ క్యాంప్ నిర్వహించి ఆరోగ్య పరీక్షలు చేశారు. కలెక్టరేట్ వద్ద వారికి అవసరమైన ఆర్థిక సాయం, ప్రయాణ ఖర్చులు అందించి, ప్రత్యేక వాహనాల్లో మహారాష్ట్రలోని రాయ్‌గఢ్ జిల్లా నిజాంపూర్ తాలూకాకు సురక్షితంగా పంపించారు. కొత్తచెరువు, గోరంట్ల

వెట్టి చాకిరి నిరోధక చట్టం కింద బాధితులకు కలెక్టర్ రిలీజ్ సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం.

బండ్ల గణేష్ నివాసానికి ఎమ్మెల్యే పరిటాల సునీత

- కుమార్తె, అల్లుడికి ధర్మవరం పట్టు వస్త్రాలు ఇచ్చి శుభాకాంక్షలు
- పరిటాల రవితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్న బండ్ల గణేష్

ధర్మవరం పట్టు వస్త్రాలు అందిస్తున్న దృశ్యం

అనంతపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త బ్యూరో

సినీనటుడు, నిర్మాత బండ్ల గణేష్ నివాసానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత వెళ్లారు. గత ఆదివారం బండ్ల గణేష్ కుమార్తె జనని, అల్లుడు సూర్య తేజ వివాహం ఘనంగా జరిగింది. వివాహానికి పరిటాల శ్రీరామ్, పరిటాల సిద్ధార్థ హాజరయ్యారు. ఆరోజు హాజరు కాలేకపోయిన ఎమ్మెల్యే సునీత శుక్రవారం ఫిల్మ్ నగర్‌లోని బండ్ల గణేష్ నివాసానికి వెళ్లారు. గణేష్ దంపతులు ఎమ్మెల్యే సునీతకు ఘన స్వాగతం పలికారు. నూతన వధూవరులకు ఆమె ధర్మవరం పట్టువస్త్రాలు ఇచ్చి ఆశీర్వదించారు. అనంతరం కుటుంబసభ్యులతో ఆత్మీయంగా గడిపారు. శ్రీరాములయ్య సినిమా సమయం నుంచి బండ్లగణేష్ కు పరిటాల కుటుంబంతో అనుబంధం ఉంది. ఆ సినిమాలో నటించిన బండ్ల గణేష్ పరిటాల రవితో సన్నిహితంగా ఉండేవారు. ఆ రోజులను గణేష్ మరోసారి గుర్తు చేసుకున్నారు. పరిటాల రవితో అనుబంధాన్ని మరువలేనిదని గణేష్ అన్నారు.

స్థానికంకు ప్రణాళిక సిద్ధం చేసుకోండి - ఎస్పీ

కొత్త స్టేషన్ నిర్మాణంకు స్థలం పరిశీలిస్తున్న ఎస్పీ



రికార్డులను పరిశీలిస్తున్న ఎస్పి

డి. హిరెహాళ్ ఆగస్టు 20 ప్రభాతవార్త

త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండ ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని జిల్లా ఎస్పీ జగదీష్ ఐపీఎస్ ఆదేశించారు. శుక్రవారం డి. హిరెహాళ్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ ఆకస్మిక తనిఖీ చేసి ఎస్ ఐ గురుప్రసాద్ రెడ్డికి స్థానికసంస్థల ఎన్నికలనిర్వహణ సందర్భంగ పోలీసులు తమవంతు బాధ్యతగా చేపట్టాల్సిన పలు అంశాలపై సూచనలు చేశారు. రాష్ట్ర విద్య, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఈనెల 25న రాయదుర్గం నియోజకవర్గం లోని కనేకల్ మండల పర్యటనలో భాగంగ సభా వేదిక ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన ఆయన డి.హిరెహాళ్ పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. స్థానిక ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండ ప్రణాళికాబద్ధంగ గ్రామాల్లో ముందస్తు జాగ్రత్తలు చేపట్టి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఎస్ఐను ఆదేశించారు. ముందస్తు చర్యల్లో భాగంగ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు గొడవలకు దూరంగ ఉండేల ప్రజలు, యువత, విద్యార్థులను చైతన్య పరుస్తూ గ్రామ సభలు ఏర్పాటు చేసి నేరాలు జరగకుండ బాధ్యతగ వ్యవహరించాలని ఎస్పి సూచించారు. స్థానిక ఎన్నికలకు ముందు గతంలో గ్రామాల్లో ప్రజలను ఇబ్బందులు పాలు చేసిన వ్యక్తులను బైండోవర్‌చేసి తిరిగిగ్రామాల్లో గొడవలకు కారకులుకాకుండ అలాంటి వారిపై నిఘాఉంచాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. అనంతరం పాలనాపరమైన పలు రికార్డులను పరిశీలించి స్టేషన్ పరిధిలో జరుగుతున్న నేరాలు, ప్రమాదాలు తదితర అంశాల గురించి ఎస్ఐను విచారించి తెలుసుకున్నారు. ఈ నేపథ్యంలో మండల కేంద్రంలో నూతన పోలీస్ స్టేషన్ భవనం నిర్మాణంకు స్థలంను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డీఎస్సీ విజేతల ఇళ్లకు వెళ్లిన మంత్రి సవితమ్మ..

కష్టపడి సాధించిన విజయం.. భయపడొద్దని భరోసా..

పెనుకొండ ఆగస్టు 21 ప్రభాతవార్త

డీఎస్సీకి ఎంపికైన పెనుకొండకు చెందిన జ్యోతి, గంగాధర్‌ల ఇళ్లకు మంత్రి సవిత శుక్రవారం వెళ్లి వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ పరిస్థితులు, డీఎస్సీ కోసం వారు పడిన కష్టాలను అడిగి తెలుసుకుని, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా డీఎస్సీ అభ్యర్థి జ్యోతి మాట్లాడుతూ పిల్లలను వదిలి రాత్రింబవళ్లు ఎంతో కష్టపడి చదివి ఉద్యోగాన్ని సాధించామని తెలిపారు. ఎంతో కష్టపడి సాధించిన తమ ఉద్యోగాలపై, డీఎస్సీ నిర్వహణపై నిరాధార ఆరోపణలు రావడం బాధ కలిగిస్తోందన్నారు. తమ కష్టం నిజాయితీతోనే ఉద్యోగాన్ని సాధించామని భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం గంగాధర్ మాట్లాడుతూ తాను వ్యవసాయ కుటుంబానికి చెందినవాడినని, అనేక ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూ డీఎస్సీకి సిద్ధమయ్యానని తెలిపారు. కుటుంబ బాధ్యతలను చూసుకుంటూనే ఎంతో కష్టపడి ఉద్యోగాన్ని సాధించానన్నారు. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా అందించిన డీఎస్సీ కోచింగ్ తనకు ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత >> 4



డీఎస్సీ విజేత జ్యోతి తో మాట్లాడుతున్న మంత్రి సవిత

హెచ్ఎల్‌సీ, హంద్రీనీవా ద్వారా వచ్చే నీరు మొత్తం తాగునీటి అవసరాలకే

- రైతులు మిరప, వరికి బదులు ఆరుతడి పంటలు సాగు చేసుకోవాలి
- విలేఖరుల సమావేశంలో ఎంపీడీవో, తహశీల్దార్, ఏడీఏ, హంద్రీనీవా ఏఈ

విలేఖరులతో సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, తహశీల్దార్ పి.జి.అరుణ, ఏడీఏ ఎస్.సత్యనారాయణ, హంద్రీనీవా ఏఈఈ రాఘవేంద్ర

ఉరవకొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త

రిజర్వాయర్ల నీటి మట్టం అడుగంటడం, వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ఈసారి హెచ్ఎల్‌సీ, హంద్రీనీవా కాలువల ద్వారా వచ్చే నీరు పూర్తిగా తాగునీటి అవసరాలకే వినియోగించడం జరుగుతుందని రైతులు కాలువల కింద నీటి ఆధారిత పంటలు వేయకూడదని ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్, తహశీల్దార్ పి.జి.అరుణ, ఏడీఏ ఎస్.సత్యనారాయణ, హంద్రీనీవా ఏఈ రాఘవేంద్ర సూచించారు. శుక్రవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. తాగునీటి సమస్యలు తలెత్తకుండా గ్రామాల్లో ఉన్న అన్ని మంచినీటి వనరులను ఉపయోగంలోకి తెచ్చేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.

ఈ విషయమై ఇదివరకే జిల్లా కలెక్టర్ పలు అధికారిక సమావేశాల్లో సూచనలు జారీ చేశారని తెలిపారు. రైతులు ఆరుతడి పంటలు వేసుకొనేలా 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం, వివిధ శాఖల సమావేశాల్లో అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గ్రామాల్లో టాంటాం ద్వారా హెచ్ఎల్‌సీ, హంద్రీనీవా కాలువల ద్వారా వచ్చే నీరు కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే వాడుకొనుటకు అవకాశం ఉందని తెలియజేయడం జరిగిందన్నారు. అయితే అక్కడక్కడా కొంత మంది రైతులు మిరప, వరి తదితర నీటి ఆధారిత పంటలవైపు మొగ్గుచూపి ఆందోళన చెందుతున్నారన్నారు.

ప్రస్తుత ఎల్‌నినో-వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా తాగునీటి లభ్యత కూడా ప్రమాదకరమయ్యే పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని హెచ్ఎల్‌సీ, హంద్రీనీవా కాలువల ద్వారా వచ్చే నీటిని కేవలం తాగునీటి అవసరాలకు ఉపయోగించుకునేలా రైతులు తమ పంట ప్రణాళికలను వ్యవసాయశాఖ సూచనల మేరకు చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ సూచనల మేరకు ఎల్‌నినో ఇబ్బందులను సాధ్యమైన మేరకు తగ్గించుకొనేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మనందరి కోసం చేసిన సూచనలు, ఆదేశాలు పాటించక ముందుకెళ్లి మరింత ఆర్థికపరంగా నష్టపోవద్దని రైతులను వారు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

ఘోర రోడ్డు ప్రమాదంలో తండ్రి కూతురు దుర్మరణం

ప్రమాదంలో మృతి తండ్రి సత్యన్న

ప్రమాదంలో మృతి చెందిన చిన్నారి గాయత్రి

ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన సరస్వతి

బైకును ఢీకొన్న బొలేరో

రాయదుర్గం టౌన్ ఆగస్టు 21, ప్రభాతవార్త

రాయదుర్గం పట్టణ శివారు ప్రాంతంలోని బిటిపి ప్రధాన రహదారిపై బిటీపీ లేఅవుట్ సమీపంలో ఆకస్మాత్తుగా బొలెరో వాహనం అడ్డు రావడంతో రాయదుర్గం నుండి ద్విచక్ర వాహనంపై స్వగ్రామం పులకుంటకు ద్విచక్ర వాహనంపై వెళుతుండగా రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఇందులో అపస్మార్క స్థితిలో ఉన్న తండ్రి కూతురు దుర్మరణం పాలయ్యారు. శుక్రవారం రాయదుర్గం పట్టణం నుండి ప్రభుత్వ ఆసుపత్రిలో చిన్నారులను చికిత్స చేయించుకొని స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా బీటీపీ లేఔట్ వద్ద బులోరా వాహనం వారి కుటుంబానికి యమపాశంగా మారింది. ఘోరరోడ్డు ప్రమాదంలో పులకుంట గ్రామానికి చెందిన సత్యన్న (26), కూతురు చిన్నారి గాయత్రి (2) దుర్మరణం పాలయ్యారు, మృతుడి భార్య సరస్వతి, అపస్పారక స్థితిలో ఉంది. సమాచారం తెలుసుకున్న రాయదుర్గం అర్బన్ ఎస్ఐ సురేష్ క్షతగాత్రులను పాత్రికేయుడు ప్రకాష్ సహకారంతో హుటాహుటిన రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం బళ్ళారి నిమ్స్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో సత్యాన్న మృతి చెందాడు. మృతుడి కూతురు చిన్నారి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. ఎస్సై సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఇంటింటికి వెళ్లి ప్రజలకు సంక్షేమ పథకాలు

- టిడిపి శ్రేణులు

ప్రజలకు కరపత్రం అందించి సంక్షేమ పథకాల ను వివరిస్తున్న దృశ్యం

మడకశిర టౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త

మడకశిర పట్టణం రెండేళ్ల కూటమి ప్రభుత్వ పాలనలో ఇంటింటికీ సంక్షేమ కార్యక్రమాలను అందించామని పట్టణంలోని టిడిపి నాయకులు తలమర్ల సుబ్బరాయుడు, బూత్ ఇంచార్జ్ బుల్లెట్ శంకర్, ఆటో బాబు, పట్టణ టిడిపి కార్యదర్శి శ్రీరాములు, ఎలక్ట్రికల్ ఈశ్వర్, కాపు రామాంజనేయులు తదితర టిడిపి నాయకులు తెలిపారు. సత్యసాయి జిల్లా అధ్యక్షులు,టిటిడి బోర్డు మెంబర్, ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ల ఆదేశాల మేరకు మడకశిర పట్టణం లోని 16వ వార్డు సీసీ బండ,మారుతీ నగర్, శుక్రవారం ఉదయం ఖిఇంటింటా కూటమి ప్రభుత్వంఖి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా తలమర్ల సుబ్బరాయుడు,బూత్ ఇంచార్జ్ బుల్లెట్ శంకర్, ఆటో బాబు, పట్టణ టిడిపి కార్యదర్శి శ్రీరాములు, ఎలక్ట్రికల్ ఈశ్వర్, కాపు రామాంజనేయులు లు మాట్లాడుతూ.. రెండేళ్ల పాలనలో సంక్షేమంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలపై సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు లు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను వివరించేలా ఢీ 2 డి కార్యక్రమాన్ని చేపట్టి విజయవంతం చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు.కార్యకర్తలు. మహిళలు.యువత తదితరులు పాల్గొన్నారు.

వనజక్షమ్మ భౌతిక కాయానికి నివాళులర్పించిన పాల బండ్ల శ్రీరాములు

బ్రహ్మసముద్రం ఆగస్టు 21 ప్రభాతవార్త

నివాళులర్పిస్తున్న దృశ్యం

బ్రహ్మసముద్రం మండలం మముదూరు గ్రామానికి చెందిన వనజాక్షమ్మ అనారోగ్యం తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు ఆదేశాల మేరకు, బ్రహ్మసముద్రం మండల పార్టీ అధ్యక్షులు పాల బండ్ల శ్రీరాములు మాముదూరు గ్రామంలోని మృతురాలి నివాసానికి చేరుకున్నారు. వనజాక్షమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి, వారిని ఓదార్చారు. శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు తరపున, పార్టీ తరపున వనజాక్షమ్మ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఎలాంటి కష్టం వచ్చినా ఆదుకుంటామని ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని నివాళులర్పించారు.

వర్షం కోసం ఊరి గాడిదలకు పెళ్లి

బెలుగుప్ప ఆగస్టు 21 ప్రభాత వార్త

బెలుగుప్ప మండల పరిధిలో బెలుగుప్ప తాండ లో శుక్రవారం రోజున వర్షం కోసం ఊరి గాడిదలకు ఆ గ్రామ పెద్దలు ప్రజలు సమక్షంలో బళ్లారి దుర్గమ్మ దేవాలయం లో పెళ్లి చేశారు మగ గాడిదకు ఆడ గాడిదకు సాంప్రదాయంగా చీర సారే దుస్తులతో ముస్తాబు చేసి తండాలో వీధుల గుండా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆ గ్రామ ప్రజలు మాట్లాడుతూ ఇలా చేయడం వల్ల వర్షం వస్తుందని ఆచారంతో గాడిదలకు పెళ్లి చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

- ఎస్ఐ అమీర్‌ఖాన్

డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

గుత్తి, ఆగస్టు 21 ప్రభాతవార్త

రవాణా శాఖ నిబంధనలు ఉల్లంఘించి డ్రైవర్లు వాహనాలు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ అమీర్‌ఖాన్ హెచ్చరించారు. శుక్రవారం అర్బన్ సిఐ రామారావు ఆధ్వర్యంలో రాజీవ్ సర్కిల్లో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నిర్దేశించిన మేరకు మాత్రమే ప్రయాణికులను ఆటోల్లో ఎక్కించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే 10 వేల రూపాయల జరిమానా విధిస్తూ, లైసెన్సును రద్దు చేస్తామని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామాంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మహాలక్ష్మి అమ్మవారి సేవలో ఉపాధ్యక్ష దంపతులు



అమ్మవారిని దర్శించుకుంటున్న ఉపాధ్యక్ష దంపతులు

డి.హిరెహాళ్ ఆగస్టు 21 ప్రభాతవార్త

వరలక్ష్మి వ్రతం ను పురస్కరించుకుని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎం. వన్నూరుస్వామి, తాజా మాజీ ఎం పవిత్ర దంపతులు తమ 21వ వివాహ వార్షికోత్సవం సందర్భంగ మహాలక్ష్మి అమ్మవారి సేవలో తరించారు. శుక్రవారం డి.హిరెహాళ్ మండలం ఓబులాపురం సమీపంలో వెలిసిన మహాలక్ష్మి నిత్యాన్నదాన అమ్మవారి ఆశ్రమం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి భక్తుల మధ్య వివాహ వార్షికోత్సవం జరుపుకున్నారు. అమ్మవారికి వరలక్ష్మి వ్రతం సందర్భంగ అర్చకుల ఆధ్వర్యంలో అష్టోత్తరం, కుంకుమార్చన తదితర ప్రత్యేక పూజలు చేయించి మొక్కలు తెచ్చుకుని అమ్మవారి ఆశీర్వాదం పొందారు. పూజల అనంతరం అర్చకులు మహా మంగళహారతి చేసి దంపతులతో పాటు మిత్రులు, భక్తులకు తీర్థప్రసాదాలు గావించారు.

రెండేళ్ల పాలనలోనే హామీలన్నీ అమలు ఇంటింటికి టిడిపిలో నాయకులు

హిందూపురం ఆగస్టు 21 ప్రభాతవార్త

ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

ఆంధ్రప్రదేశ్ లో అధికారంలోకి వచ్చి కేవలం రెండేళ్లలోనే ఇచ్చిన హామీలన్నీ కూటమి ప్రభుత్వం నెరవేర్చిందని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. పట్టణం లోని 19 వ వార్డ్, వాల్మీకి నర్కిల్, విద్యానగర్ నందు ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని, కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు పాలన, అలాగే మన బాలకృష్ణ ఆధ్వర్యంలో హిందూపురం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరిస్తున్నామని నాయకులు చెప్పారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటూ, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ, నియోజకవర్గ పరిశీలకులు నాగేశ్వరరావు యాదవ్, తెలుగుయువత అసెంబ్లీ ఉపాధ్యక్షులు ఎర్రగడ్ల పవన్, మోద శివ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వరలక్ష్మి వ్రతం వేడుకలు

వరలక్ష్మి వ్రతం చేస్తున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 21 ప్రభాతవార్త

గుత్తి, గుత్తి ఆర్ఎస్ పట్టణాల్లో శుక్రవారం శ్రావణమాసం రెండవ శుక్రవారం పురస్కరించుకొని వరలక్ష్మి వ్రతం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ప్రధాన అర్చకులు వాసుదేవశర్మ అమ్మవారికి విశేష పంచామృత అభిషేకం, సుగంధ ద్రవ్య అభిషేకంతో ప్రత్యేక పూజలు గావించారు. అనంతరం వరలక్ష్మి వ్రతం గురించి వ్రతం యొక్క కథను వివరించారు. అదేవిధంగా గుత్తిఆర్ఎస్‌లోని దేవాలయంలో వరలక్ష్మి వ్రతం జరిగింది. మహిళలు తమ గృహాల్లో వరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. అనంతరం దేవాలయాల్లో భక్తాదులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

శ్రీ కొల్లాపురీ మహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న ఆర్డీవో

అమ్మవారిని దర్శించుకున్న ఆర్డీవో దృశ్యం

రొళ్ల ఆగస్టు 21 ప్రభాతవార్త

మండలంలో సుప్రసిద్ధ పురాతన చారిత్రక రత్నగిరిలో వెలసిన శ్రీకొల్లాపురీ మహాలక్ష్మి అమ్మవారిని శుక్రవారం మడకశిర రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ నాగప్రసన్నలక్ష్మి దర్శించుకున్నారు. శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా అమ్మవారికి చీర, వడి బియ్యం సమర్పించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ ధర్మకర్తలు, సంస్థానం రాజ వంశీకు లు, ఆలయ ధర్మకర్తలు రాజా రంగప్పరాజు ఆర్డీవోను సత్కరించారు. అనంతరం రత్నగిరి కోటలోని శ్రీ కాళికాంభ కమటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆర్డీవో తీర్థప్రసాదాలు అందించి, సత్కరించారు.

వరలక్ష్మి పూజల్లో పాల్గొన్న భక్తులు

డి.హిరెహాళ్ ఆగస్టు 21 ప్రభావతవార్త

మహాలక్ష్మి అమ్మవారు

వరలక్ష్మి వ్రతం ను పురస్కరించుకుని మహాలక్ష్మి అమ్మవారి నిత్య అన్నదాన ఆశ్రమ ఆలయంలో ప్రధాన అర్చకులు రఘుస్వామి ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతం ను భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శుక్రవారం డి.హిరెహాళ్ మండలం ఓబులాపురం సమీపంలో వెలిసిన మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో భక్తులు వరలక్ష్మి పూజలను ఘనంగ నిర్వహించుకున్నారు. ఈ నేపథ్యంలో భక్తులు మహాలక్ష్మి అష్టోత్తరం, కుంకుమార్చన తదితర పూజలు నిర్వహించి అమ్మవారి పారాయణం అనంతరం అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు జరిపించి దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి పూజా కార్యక్రమంలో మండలంలోని పలు గ్రామాల నుంచి, మండలముకు సరిహద్దును ఉన్న బళ్లారి, చిత్రదుర్గ, విజయనగర తదితర జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి వరలక్ష్మి పూజల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించి మొక్కలు తీర్చుకున్నారు. పూజల అనంతరం అర్చకులు అమ్మవారికి మహా మంగళహారతి ఇచ్చి భక్తులకు తీర్థప్రసాదాలు గావించారు.

ఘనంగా మహాలక్ష్మి అమ్మవారికి జ్యోతుల ఉత్సవం

భక్తులతో కిటకిటలాడుతున్న మహాలక్ష్మి ఆలయం

గుడిబండ ఆగస్టు 21 ప్రభాతవార్త

వరమహాలక్ష్మీ పండగ సందర్భంగా మండల కేంద్రంలో వెలసిన శ్రీ మహాలక్ష్మీ దేవాలయంలో శుక్రవారం జ్యోతుల ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించి అమ్మవారికి విశేష పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని జ్యోతులను వెలిగించి శ్రీ మహాలక్ష్మీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. జ్యోతుల ఉత్సవం సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిక్కిరిశాయి. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు ప్రార్థించారు. ఉత్సవం సందర్భంగా ఆలయంలో భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

కుల వివక్ష, ఆలయ ప్రవేశాల నిరాకరణ, ఆంక్షలు క్షమించరాని నేరం

- కుల వివక్ష పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప
- ఉరవకొండకు చేరిన సామాజిక శంఖారావ జీపు యాత్ర
- 24న జరిగే ఛలో కలెక్టరేట్ విజయవంతానికి పిలుపు

సభలో మాట్లాడుతున్న కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి

ఉరవకొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త

కుల వివక్ష, ఆలయ ప్రవేశాల నిరాకరణ, పనుల ప్రదేశంలో రెండు బిందెల పద్ధతి, పెళ్లి, పీర్ల ఊరేగింపుల్లో ఆంక్షలు, హోటళ్లలో రెండు గ్లాసుల విధానం క్షమించరాని నేరాలని కుల వివక్ష పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి వాపోయారు. దళితుల సమస్యల పరిష్కారం కోసం కేవీపీఎస్, ఏఐఏడబ్ల్యూయు ఆధ్వర్యంలో ఈనెల 19వ తేదీ నుండి చేపట్టిన సామాజిక శంఖారావ జీపు యాత్ర శుక్రవారం ఉరవకొండ చేరింది. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కూడళిలో ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడారు. జిల్లాలో దాదాపు 3.34 లక్షల మంది దళితులు ఉండగా 577 గ్రామాల్లో 745 దళిత కాలనీలు ఉన్నట్లు ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయన్నారు. అయితే దళితులు స్మశానాలు, ఇంటి స్థలాలు, ఇళ్లు, కనీస వసతులు, సౌకర్యాలు, విద్య, ఉపాధి, భూమి తదితర సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం అర్హులైన కుటుంబాలకు తక్షణం ఇళ్ల స్థలాలు కేటాయించాలన్నారు. ప్రత్యేక స్మశానాల కోసం జీవో 1235 ప్రకారం స్థలాలు కేటాయించాలన్నారు. దోనేకల్లు కుల వివక్ష కొనసాగుతోందని కూలి పనులవద్ద రెండు బిందెల పద్ధతి అమలు జరుగుతోందని, ఆలయాల్లో ప్రవేశం లేదని, దళితులకు పెళ్లి ఊరేగింపులు నిర్వహించుకునేందుకు అనుమతి ఇవ్వడం లేదని ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకొని బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ సబ్‌ప్లాన నిధులతో గ్రామంలో ట్యాంకు నిర్మించినప్పటికీ దళిత కాలనీలకు నీరు రావడంలేదని, గ్రామంలో అందరికీ ఒకే స్మశానం ఉండగా దళితులకు తక్కువ స్థలం కేటాయించారని వాపోయారు. కమ్మూరులోని ఎస్సీ కాలనీల్లో వీధి దీపాలు లేవని, ఆలయ ప్రవేశాలు కల్పించడం లేదని, పొట్టిపాడులో తాగునీటి సమస్య ఉందని వెంటనే పరిష్కరించాలన్నారు. నెరమెట్లలో స్మశానం ఏర్పాటు చేయాలని, అర్హులందరికీ ఇంటి స్థలాలు, ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వివిధ డిమాండ్ల పరిష్కారానికి ఈనెల 24న నిర్వహిస్తున్న ఛలో కలెక్టరేట్ కార్యక్రమానికి దళితులు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, కార్మిక సంఘం జిలాల ఉపాధ్యక్షులు సూరి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశులు, రంగారెడ్డి, నియోజకవర్గ నాయకులు సుంకన్న, విడపనకల్లు నాయకులు గోవిందమ్మ, చిన్న గోవిందమ్మ, సీఐటీయూ నాయకులు రామాయణమ్మ, ప్రజా నాట్య మండలి కళాకారులు పుల్లన్న, ఈశ్వర్, ఈరస్వామి తదితరులు పాల్గొన్నారు.

లోకోత్తర ప్రేమ, ఐక్యత, పవిత్రత కలిగి ఉండాలి

- రాజయోగిని బ్రహ్మకుమారి నిర్మలాజీ అక్క
- బ్రహ్మకుమారీ సేవా కేంద్రంలో ఘనంగా రాఖీ పండుగ

ఉరవకొండ, ఆగస్టు 21 ప్రభాతవార్త

మాట్లాడుతున్న రాజయోగిని బ్రహ్మకుమారి నిర్మలాజీ అక్క

నిర్మలజీ అక్కకు రాఖీ కడుతున్న పుష్ప అక్క

పరమాత్మతో మన దివ్య బంధాన్ని లోకోత్తర ప్రేమ, ఐక్యత, పవిత్రతతో కలిగి ఉండాలని హుబ్లీ సబ్‌జోన్ బ్రహ్మకుమారి సేవా కేంద్రం రాజయోగిని బ్రహ్మకుమారి నిర్మలాజీ అక్క అన్నారు. పట్టణంలోని బ్రహ్మకుమారీస్ సేవా కేంద్రంలో శుక్రవారం ఇంచార్జ్ పుష్ప అక్క ఆధ్వర్యంలో జరిగిన రాఖీ పండుగ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ రాఖీ కట్టి మిఠాయిలు పంచి పండుగ విశిష్టతను తెలియజేశారు. రాజయోగిని బ్రహ్మకుమారి నిర్మలాజీ అక్క మాట్లాడుతూ రాఖీ అంటే గౌరవం, స్వీకరించుట, దయ, కరుణ, వినయం, ఆత్మపరిశీలన అని అర్థం అన్నారు. స్నేహవాహిని, శక్తిదాయిని, పరమ పావనమైన రాఖీలో పవిత్రత యొక్క ప్రకాశం, ఆత్మీయత యొక్క తేజస్సు ఇమిడి ఉన్నాయన్నారు. జీవితంలో దివ్య గుణాలను అలవర్చుకుంటూ మన అన్ని సంబంధాలను మరింత దృఢ పరుచు కోవాలన్నారు. ప్రస్తుత కాలంలో పరంజ్యోతి పరమాత్మ ఈ భూమిపై అవతరించారన్నారు. పవిత్ర రాఖీ పండుగ రోజున అన్ని రకాల ప్రతికూలతల నుండి విముక్తి పొంది ఎల్లపుడూ ఉన్నతమైన సకారాత్మక కర్మలనే చేస్తామని ప్రతిజ్ఞ చేస్తూ పరమాత్ముని దయా హృదయపు ఛత్రఛాయలో ఉందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్, ఆయుర్ సంస్థల ప్రతినిధులు టి.గణేష్‌బాబు, బి.శ్రీరాములు, కె.సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ సౌజన్యలక్ష్మికి ఘన సత్కారం

తహశీల్దార్ సౌజన్యలక్ష్మిని సత్కరిస్తున్న దృశ్యం

లేపాక్షి, ఆగస్టు 21 ప్రభాతవార్త

వరుసగా నాల్గవ సంవత్సరం కూడా ఉత్తమ తహశీల్దార్‌గా ఎంపికై పురస్కారాన్ని అందుకున్న లేపాక్షి తహశీల్దార్ సౌజన్యలక్ష్మిని శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సత్కరించారు. టిడిపి మండల కన్వీనర్ అభిలాష్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు తహశీల్దార్‌ను శాలువాతో సత్కరించి, వినాయకుని ప్రతిమను అందచేసి అభినందనలు తెలిపారు. మండలంలో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, మెరుగైన పాలనా సేవలు అందిస్తున్నందుకే ఆమెకు ఈ వరుస గుర్తింపు లభించిందని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గంగాధర్, పార్టీ నాయకులు జయకృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌గౌడ్, గనిబిపల్లి శివశంకర్‌గౌడ్, సిటీ ఆంజనేయులు, జనసేన మండల అధ్యక్షుడు బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

చెకుముకి పోస్టర్ల ఆవిష్కరణ

గుత్తి, ఆగస్టు 21 ప్రభాతవార్త

నేటి సమాజంలో పెరుగుతున్న సైన్స్ పరిజ్ఞానం పట్ల అవగాహన కల్పించుకునేందుకు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో విద్యార్థులకు చెకుముకి టాలెంట్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు జెవివి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం చెకుముకి టాలెంట్ 2026 సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ రంగన్న, మాజీ జిల్లా అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, నాయకులు శ్రీధర్‌గౌడ్, రామాంజనేయులు, రంగనాథ్, శ్రీనివాసులు, గుత్తి కోట సంరక్షణ సమితి అధ్యక్షుడు విజయభాస్కర్‌చౌదరి, విజయకుమార్, రాజశేఖర్, నాగ సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

బానిస సంకెళ్ల నుంచి విముక్తి

కార్మికులు నివసిస్తున్న ప్రాంతాల్లో తనిఖీలు చేపడుతున్న దృశ్యం

కార్మికులను సొంత ప్రాంతాలకు తరలిస్తున్న దృశ్యం

కంబదూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త

కంబదూరు మండల పరిధిలోని రాంపురం గ్రామంలో బాండెడ్ లేబర్ (వెట్టి చాకిరీ) వ్యవస్థ వెలుగులోకి వచ్చింది. గ్రామ శివారు ప్రాంతాల్లోని బీడు భూముల్లో కంప చెట్లను తొలగించి, వాటిని కాల్చి బొగ్గు తయారు చేసే పనుల్లో కార్మికులను బలవంతంగా పనిచేయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. అనంతపురం జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాల మేరకు ఆర్డీవో వసంత్ బాబు ఆధ్వర్యంలో రాంపురం గ్రామంలో రెవెన్యూ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెండు కుటుంబాల వద్ద వెట్టి చాకిరీ చేస్తున్న ఆరుగురు కార్మికులను గుర్తించారు. వీరంతా మహారాష్ట్రలోని రాయగడ్ జిల్లా వాసులుగా అధికారులు గుర్తించారు.బాండెడ్ లేబర్ వ్యవస్థ నుంచి ఆరుగురికి విముక్తి కల్పించిన అధికారులు, వారిని సురక్షితంగా వారి స్వస్థలమైన మహారాష్ట్రకు తరలించారు. బొగ్గు తయారీ నిర్వహకుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ లోకేష్ తెలిపారు. వెట్టి చాకిరీ, బలవంతపు శ్రమకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. కార్మికుల హక్కులు, రక్షణ కోసం తనిఖీలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. బాండెడ్ లేబర్ వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో తహశీల్దార్ బాలకిషన్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ అధికారి, ఎస్పీ లోకేష్, సీడీపీవో భారతి తదితరులు పాల్గొన్నారు.

వినూత్నంగా ప్రకృతి వ్యవసాయం వక్క తోటలో సిరుల సందడి

గుడిబండ ఆగస్టు 21 ప్రభాతవార్త

వక్కతోటలో వరలక్ష్మి వ్రతం

ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబిస్తూ కడుపులయ్యపాళ్యం గ్రామానికి చెందిన విష్ణువర్ధన్ అనే రైతు తన వక్క తోటలో మంచి దిగుబడులు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. వక్క పంటతో పాటు వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, ఇతర అంతర పంటలను సాగు చేస్తూ పంటల వైవిధ్యాన్ని పెంచుతున్నారు. సిటిఐఓ లక్ష్మా నాయక్ మార్గదర్శకత్వంలో, ఎంటి రమేష్ సహకారంతో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేస్తున్న పంటలకు మంచి దిగుబడి రావడంతో రైతు విష్ణువర్ధన్ వక్క తోటలో వరలక్ష్మి పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఒకే పొలంలో పలు రకాల పంటలను సాగు చేయడం ద్వారా రైతు కుటుంబానికి ఆహార భద్రతతో పాటు అదనపు ఆదాయం లభిస్తోందని తెలిపారు. రసాయనాల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటించడం వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పంటల ఉత్పాదకతకు దోహదపడుతోందన్నారు. ప్రకృతితో మమేకమై పంటల వైవిధ్యాన్ని పెంచుతూ, స్థిరమైన వ్యవసాయానికి బాటలు వేస్తున్న విష్ణువర్ధన్ వక్క తోట స్థానిక రైతులకు ఆదర్శంగా నిలుస్తోంది. ప్రకృతి వ్యవసాయంతో తక్కువ పెట్టుబడితో స్థిరమైన ఆదాయాన్ని పొందవచ్చని ఈ తోట నిరూపిస్తోందని పలువురు పేర్కొన్నారు.

నేరాలపై విద్యార్థులు, యువత అప్రమత్తంగా ఉండాలి..!

పలు చోట్ల పోలీసుల విస్తృత అవగాహన సదస్సు

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ధర్మవరం రూరల్ ఆగస్టు 21 ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ధర్మవరం రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో ఎస్.ఎల్.ఎన్ కేఫ్‌లో శనివారం ప్రజలు, యువతకు నేరాల నివారణపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బొజ్జప్ప, నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. వర్తమాన సమాజంలో పెరుగుతున్న వివిధ రకాల నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు. యువత చెడు అలవాట్లకు, గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ రవాణా లేదా వినియోగానికి పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో మోసాలు... ఇటీవల పెరుగుతున్న ´డిజిటల్ అరెస్ట్ పేరుతో జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే ఆన్‌లైన్ బెదిరింపులు, అనుమానాస్పద ఫోన్ కాల్స్‌ను నమ్మవద్దని తెలిపారు. సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు లేదా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. మహిళలు, పిల్లల భద్రతకు ప్రాధాన్యం మహిళలు, పిల్లల భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పోలీసులు తెలిపారు. లైంగిక వేధింపుల నుంచి పిల్లలను రక్షించేందుకు పోక్సో చట్టం కఠినంగా అమలవుతోందని వివరించారు. ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు...కళాశాలలు, హాస్టళ్లలో ర్యాగింగ్ చేయడం నేరమని, విద్యార్థులు ఇటువంటి చర్యలకు దూరంగా

03ATP27_03ATP27.qxd 21-08-2026 PM 10:55 Page 1

పాత తరం ధ్రువతార గగనంలోకి

- షావుకారు జానకి కన్నుమూత
- అలనాటి జానకితో నేటి రంగస్థలం కళాకారుడు

అనంతపురం కల్చరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త

భారత ప్రభుత్వం పద్మశ్రీ పురస్కారంతో సత్కరిస్తున్న దృశ్యం

షావుకారు జానకిగా ప్రసిద్ధిచెందిన శంకరమంచి జానకిలో 1931 జన్మించారు. ఆమె రేడియో నాటికల ద్వారా కెరీర్ ప్రారంభించింది. శ్వాసకోశ, వృద్ధాప్య సంబంధిత సమస్యలతో బాధపడుతున్న షావుకారు జానకి 94 ఏళ్ల వయస్సులో చెన్నైలోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూసింది. ఆమె చివరి సారి అన్నీ మంచి శకునములే (2023) చిత్రంలో కనిపించింది. అలనాటి రంగస్థల, సినీ కథానాయిక. తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో 370కి పైగా సినిమాల్లో నటించింది. ఇందులో సుమారు 2 వందలకి పైగా కథానాయిక పాత్రలు పోషించింది. తెలుగు, తమిళ భాషల్లో ఎన్.టి.రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, ఎం.జి.ఆర్, శివాజీ గణేశన్ మొదలైన నటుల సరసన కథానాయికగా చేసింది. భారత ప్రభుత్వం ఆమెను 2022లో పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది.

కళాకారుడు వరప్రసాద్ కుటుంబ సభ్యులతో

అలనాటి రంగస్థలం కథానాయకతో నీటి రంగస్థలం కళాకారులు వరప్రసాద్ మాటల్లో..షావుకారు జానకి కళ్ళు మూశారు అని తెలిసిన వెంటనే చాలా బాధ వేసింది. 1997లో ధర్మవరం కళాజ్యోతి సమస్త ఆహ్వానం మేరకు ఆమె విచ్చేశారు. అప్పుడప్పుడే రంగస్థలం లోనికి ప్రవేశిస్తున్నటువంటి నేను ఆమెను స్ఫూర్తిగా తీసుకొని ఆమెతో కలయడం జరిగింది. మా కుటుంబ సభ్యులతో అందరితోను ఫోటోలు తీసుకుని అవకాశాన్ని ఇచ్చారు. అంత ప్రముఖ సినీనటి షావుకారు జానకి టు ఫోటోలు దిగడం ఆరోజు నాకు మాటలలో చెప్ప లేని ఆనందం కలిగింది. ఆమె ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నాను.

ఉర్దూ విద్యను కాపాడండి..ఉర్దూ టీచర్ల సమస్యలు పరిష్కరించండి..

- ఆల్ మేవా వినతి...

జిల్లా విద్యాధికారికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త

అనంతపురము జిల్లాలో ఉర్దూ మీడియం విద్యార్థులు, ఉర్దూటీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం (ఆల్ మేవా) నాయకులు రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ ఫక్రుద్దీన్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు జిల్లా విద్యాశాఖాధికారి అయ్యూబ్ హుసేన్‌కి వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం ఉదయం స్థానిక ఉపాధ్యాయ భవన్‌లో నూతనంగా జిల్లా విద్యాశాఖ అధికారిగా పదవి చేపట్టిన అయ్యూబ్ హుస్సేన్‌ను ఆల్ మేవా నాయకులు కలిసి ఆయనను ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భంగా మేవా జిల్లా అధ్యక్షులు షేక్షావలి, ప్రధాన కార్యదర్శి ఫారూఖ్‌లు మాట్లాడుతూ..రాజ్యాంగం కల్పించిన మాతృభాషలో విద్య హక్కు జిల్లాలో అమలు కావడం లేదని, విద్యా హక్కు చట్టం ప్రకారం త్రిభాషా సూత్రం అమలు చేయడం లేదని, చాలా పాఠశాలల్లో ఉర్దూ భాషను ఒక ఆప్షన్‌గా కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ మేవా జిల్లా వ్యవస్థాపక అధ్యక్షులు వై.ఫక్రుద్దీన్, జిల్లా అధ్యక్షులు షేక్షావలి, ప్రధాన కార్యదర్శి ఫా రూక్, ఎఎం బాషా, దౌలా, జిలాన్, మహబూబ్ బాషా, సీనియర్ యుటిఎఫ్ నాయకులు, మేవా సలహాదారులు జిలాన్, బాబా సాహెబ్, విశ్రాంత ఉపాధ్యాయులు రియాజుద్దీన్, జూటూరు షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

మాదిగ మహిళలు ఉద్యమాలకు సిద్ధం కావాలి

- మహాజన మహిళా మండలి జాతీయ అధ్యక్షురాలు జెపి లత మాదిగ

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త

మాట్లాడుతున్న మహాజన మహిళా మండలి జాతీయ అధ్యక్షురాలు జెపి లత మాదిగ

మాదిగ మహిళలు ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని మహాజన మహిళా సమాఖ్య జాతీయ అధ్యక్షురాలు జెపి లత మాదిగ పిలుపునిచ్చారు. ఎవమార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్త పర్యటనలో భాగంగా శుక్రవారం అనంతపురంలోని ఉపాధ్యాయ భవన్ లో ఏర్పాటు చేసిన మాదిగ మహిళా సమాఖ్య నేతల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమావేశానికి మహిళా సమాఖ్య జాతీయ కార్యదర్శి శాంతి కుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మహిళా నాయకురాలు మాట్లాడుతూ.. సంఘానికి అనుబంధంగా ఉన్న మాదిగ మహిళా సమాఖ్యను గ్రామస్థాయి నుండి బలోపేతం చేయడానికి కార్యాచరణ రూపొందించడం జరిగిందని అన్నారు. మంద కృష్ణ మాదిగ గారి నాయకత్వంలో మద్యపాన నిషేధాన్ని కోరుతూ అక్టోబర్ 2న హైదరాబాద్ నగరంలో లక్షలాదిమంది మహిళలతో ర్యాలీ నిర్వహిస్తామని అన్నారు. మద్యపానం వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలు చిన్న భిన్నమవుతున్నాయని, ప్రభుత్వాలు మద్యం వల్ల ఆదాయాలు చూసుకుంటున్నాయిగానీ, ప్రజల సంక్షేమాన్ని మరిచిపోయాయని అన్నారు. ఈకార్యక్రమంలో ఎంఎంఎస్ జాతీయ కోర్ కమిటీ చైర్మన్ చౌటుపల్లి విజయ మాదిగ, ఎంఎంఎస్ జాతీయ అధ్యక్షరాలు నంబూరి తబిత మాదిగ, ఎంఎంఎస్ జాతీయ అధ్యక్షురాలు జెపి లతా మాదిగ, ఎంఎంఎం జాతీయ అధికార ప్రతినిధి ఆలపాటి కరుణామాదిగ, ఎంఎంఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు జగ్గుల స్వతంత్ర కుమారి, ఎంఎంఎం రాష్ట్ర అధ్యక్షరాలు వాకా జానకి మాల, ఎంఎంఎం జాతీయ ఉపాధ్యక్షులు లక్ష్మి మాల పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాలు

బుక్కరాయసముద్రం ఆగస్టు 21 ప్రభాతవార్త

శ్రావణ మాసం రెండవ శుక్రవారం కావడంతో బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని పలు ఆలయాల్లో సందడి నెలకొంది.తెల్లవారు జాము నుండి వరలక్ష్మి వ్రతాలు పురస్కరించుకొని మంగళ తోరణాలు కట్టి శ్రావణ లక్ష్మిని ఆహ్వానించారు. ఈ సందర్భంగ తెలుగింటి ఆడపడచులకు సౌభాగ్యాన్ని,ఐశ్వర్యాన్ని ఇచ్చే పండుగ వరలక్ష్మి వ్రతం ఆ వరలక్ష్మిదేవి కృపాకటాక్షాలు ఈ పవిత్రమైన వరలక్ష్మి వ్రతం ప్రతి ఇంటా ఆనందం, ఐశ్యర్యం, ఆరోగ్యం, శాంతి, సుభిక్షాలను తీసుకరావాలని అమ్మవారిని మనసారా కోరుకుంటు వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు.

అధైర్య పడొద్దు.. అండగా ఉంటాం..

వైయస్సార్సీపి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి మహానంది రెడ్డి.

రాప్తాడు ఆగస్టు 21 ప్రభాతవార్త

వివరాలు అడిగి తెలుసుకుంటున్న మహానంద రెడ్డి

కష్టాలు వచ్చినప్పుడే ధైర్యంగా ఉండాలని వైయస్సార్సీపి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమిరెడ్డి మహానంది రెడ్డి, కురుబ కార్పొరేషన్ మాజీ రాష్ట్ర డైరెక్టర్ దండు రామాంజనేయులు అన్నారు. ఈనెల 20వ తేదీన ధర్మవరం క్రైమ్ పార్టీ కానిస్టేబుల్ చిరుతల మల్లికార్జున డ్యూటీకి వెళ్తూ రాప్తాడు మండలంలోని రామినేపల్లి సమీపంలో 44వ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనం అదుపుతప్పిన ఘటనలో మృతి చెందిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న భూమిరెడ్డి మహానంది రెడ్డి, దండు రామాంజనేయులు శుక్రవారం మధ్యాహ్నం రాప్తాడుకు వెళ్లి చిరుతల మల్లికార్జున మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న చిరుతల మల్లికార్జున 39 ఏళ్లకే మృతి చెందడం బాధాకరమన్నారు. మల్లికార్జున కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం..

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

వాయనాలు ఇచ్చి మొక్కులు తీర్చుకున్న మహిళలు

రాప్తాడు ఆగస్టు 21 ప్రభాతవార్త

అమ్మవారిక పూజలు నిర్వహించిన దృశ్యం

శ్రావణ మాసం రెండవ శుక్రవారం మండలంలోని పలు ఆలయాల్లో సందడి నెలకొంది. తెల్లవారుజాము నుంచే వరలక్ష్మి వ్రతాన్ని పురస్కరించుకుని మంగళతోరణాలు కట్టి శ్రావణ లక్ష్మిని సాదరంగా ఆహ్వానించారు. మండలంలో గ్రామాల్లో శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయాల్లో పండుగ వాతావరణం నెలకొంది. చిన్మయ నగర్లో సత్య సాయి జిల్లా డిప్యూటీ కలెక్టర్ విజయకుమారి వేద పండితుడు సూర్యనారాయణ ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతం జరిపించారు. హంపాపురం సమీపంలోని మోనగిరి క్షేత్రంలో శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా వరలక్ష్మి వ్రతాన్ని ఆలయ అర్చకుడు ఈశ్వరయ్య స్వామి ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించారు. 39 అడుగుల అభయాంజ నేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సహస్ర నామార్చన, మహిళలు సామూహిక కుంకుమార్చన చేపట్టారు. ఆలయానికి వచ్చిన మహిళలకు పసుపు, కుంకుమ పంపిణీ చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం చేశారు. ఈ దైవ కార్యక్రమానికి గ్రామస్తులు సహాయ సహకారాలు అందించారు. రాప్తాడులో నీలకంఠేశ్వర స్వామి, పండమేటి రాయుడు, చిన్న యనగర్లో వేంకటేశ్వర స్వామి, అయ్యవారిప ల్లిలో ఎర్రిస్వామి, బుక్కచెర్లలో నల్లలమ్మ, యర్రగుంట, పుల్లలరేవు గ్రామాల్లో చెన్నకేశవ స్వామి, మరూరులో చిన్నకదిరయ్య స్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

శాశ్వత తాగునీటి పరిష్కారం

బుక్కరాయసముద్రం ఆగస్టు 21 ప్రభాతవార్త

తాగునీరు పట్టుకుంటున్న గ్రామస్థులు

మండల పరిధిలోని సిద్దరాంపురం గ్రామంలో ఎన్నో ఏండ్లుగా తాగునీటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడు చున్నారు. తాగునీటి సమస్యను స్థానిక ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ గుర్తించి, రూ,17 లక్షల ప్రభుత్వ నిధులతో బుక్కరాయసముద్రం చెరువు సమీపంలో బోరువేయించి 3,5 కిలోమీటర్ల పైపులైన్ ద్వారా సిద్దరాంపురం గ్రామంలో ఉన్న వాటర్ ట్యాంకులకు శుక్రవారం తాగునీరు అందించారు.గ్రామానికి తాగునీరు రావడంతో ప్రజలు హర్షం వ్యక్త పరుస్తు ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి ఓబులపతి గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వ సభ్య సమావేశం

- ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, ఆగస్టు 21 ప్రభాతవార్త

ఎంపిడిఓ భాస్కర్

నేడు శనివారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సాధారణ మండల సర్వ సభ్య సమావేశం, ఎంపిపి యోగేశ్వరి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు. శుక్రవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఈ మండల సర్వ సభ్య సమావేశానికి జడ్పిటిసి, ఎంపిటిసిలు, కోఆప్షన్ మెంబర్ మండల స్థాయి అధికారులు అందరూ ఆయా శాఖల అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రగతిని వివరించేందుకు తగిన ఆధారాలతో రావాలని ఆయన తెలిపారు.

స్థానిక సంస్థల్లో బిసిలకు 34 శాతం హర్షనీయం

- మాజీ జడ్పిటిసి శాలిని

మాజీ జడ్పిటిసి శాలిని

శింగనమల, ఆగస్టు 21 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల్లో బిసిలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేయడం హర్షనీయమని, బిసిలకు స్థానిక సంస్థల్లో సముచిత స్థానం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌కు మాజీ జడ్పిటిసి శాలిని, మాజీ మండల కన్వీనర్ చితంబర దొర ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం వారు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ బిసిలకు ప్రాధాన్యత ఇచ్చే విషయంలో తెలుగుదేశం పార్టీ అన్ని పార్టీల కన్నా ముందుంటుందని, బిసిలకు సామాజిక న్యాయం, రాజకీయ సాధికారత ఒక్క తెలుగు దేశం పార్టీలతోనే సాధ్యమన్నారు. బిసిల హక్కులను కాపాడటమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని అన్ని వర్గాలకు రాజ్యాధికారం కల్పించాలని, పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. స్థానిక ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్లు ఇవ్వడం అన్నది ఒక చారిత్రాత్మక నిర్ణయమని వారు పేర్కొన్నారు.

ముగ్గురు దొంగలు అరెస్ట్..

15 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం..

అనంతపురం క్రైమ్ ఆగస్టు 21 ప్రభాతవార్త

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సీఐ హేమంత్ కుమార్

బంగారం ఆభరణాల కేసులో ముగ్గురు దొంగలను అరెస్టు చేసినట్లు ఇటుకులపల్లి సీఐ హేమంత్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం ఎటుకులపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఐ మాట్లాడారు. ఎరుకుల పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్ అండ్ బి శాఖలో ఉద్యోగం చేసే అసిస్టెంట్ ఇంజనీర్ ఇంట్లో చోరీ జరిగిందన్నారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశామన్నారు. దర్యాప్తుల భాగంగా అనంతపురం, ఆకుతోటపల్లి, ప్రాంతాలకు చెందిన మధు, పవన్, కిషోర్ లను శుక్రవారం అరెస్టు చేశామన్నారు. వారి నుండి 15 తులాల బంగారు ఆభరణాలైన గాజులు జత కమ్మలు, గొలుసు, కాలు పట్టెలు, నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. అలాగే చెడు వ్యసనాలకు బానిసైన వీరు కొన్ని ఆభరణాలను ప్రైవేటు బ్యాంకుల్లో కుదవ పెట్టి, ఆ వచ్చిన డబ్బుతో జల్సాలకు వినియోగించారన్నారు. ఆభరణాలను కూడా రికవరీ చేశామన్నారు. రికవరీ చేసిన బంగారు ఆభరణాల్లో ఒక బంగారు చైను నాలుగు ఉంగరాలు ఉన్నాయన్నారు.

స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలు

బిసిలకు రాజ్యాధికారం టిడిపితోనే

- టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఆకులేడు నాగభూషణం

శింగనమల, ఆగస్టు 21 ప్రభాతవార్త

టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఆకులేడు నాగభూషణం

బిసిలకు రాజ్యాధికారం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు ఆకులేడు నాగభూషణం పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ స్థానిక సంస్థల్లో బిసిలకు 34 శాతం రిజర్వేషన్లు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేయడం హర్షనీయమని పేర్కొన్నారు. బిసిలకు సామాజిక న్యాయం, రాజకీయ సాధికారత దిశగా ఇది మరొక కీలక అడుగు అని, తెలుగుదేశం పార్టీ బిసిల అభ్యున్నతికి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. బిసిల హక్కులను కాపాడటమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని, బిసిలకు రాజ్యాధికారం అందించాలన్న ఆలోచనతో వచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు 34 శాతం రిజర్వేషన్లు ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు, రాష్ట్ర ఐటి, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని కలిసిన డేగల కృష్ణమూర్తి

శింగనమల, ఆగస్టు 21 ప్రభాతవార్త

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీతో డేగల కృష్ణమూర్తి

అమరావతిలోని అసెంబ్లీ ప్రాంగణంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని రాష్ట్ర పంచాయితీ రాజ్ ఛాంబర్ కార్యనిర్వహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని పలు అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలపై చర్చించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ సానుకూలంగా స్పందించి త్వరలోనే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పెరవలి పుచ్చకాయల రాము తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ రమాదేవికి స్వాగతం పలికిన కుంచపు వెంకటేశులు

అనంతపురం కల్చరల్, ఆగస్టు 21 ప్రభాతవార్త

ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం అనంతరం తొలిసారిగా అనంతపురం విచ్చేసిన వడ్డే దళవాయి రమాదేవికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వడ్డెర సంఘం నాయకులు, కుల బాంధవులు ఘన స్వాగతం పలికారు. అనంతపురం నగరంలో భారీ ఊరేగింపు, ఘనమైన కాన్వాయ్‌తో ఆమెకు స్వాగతం పలకడంతో సందడి నెలకొంది. ఈ కార్యక్రమానికి అనంతపురం ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా నాయకులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఎమ్మెల్సీ దలవాయి రమాదేవికి ఘన స్వాగతం పలికి ఆమెకు అభినందనలు తెలిపారు. ముందుగా గుత్తి సుంకులమ్మ దేవాలయంలో ఎమ్మెల్సీ దలవాయి రమాదేవి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వడ్డెర సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచపు వడ్డే వెంకటేశులు మాట్లాడుతూ.. సుమారు 40 ఏళ్ల తర్వాత వడ్డెర సమాజానికి చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు వడ్డెర సమాజం తరఫున కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. వడ్డెర సమాజానికి ఎమ్మెల్సీ పదవి దక్కడం గర్వకారణమని, వడ్డెరల సమస్యలు, సంక్షేమం, అభివృద్ధి కోసం ఎమ్మెల్సీ దలవాయి రమాదేవి నిరంతరం కృషి చేయాలని కోరారు. వడ్డెర సమాజం తరఫున ఆమెకు పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు.

ఎమ్మెల్సీ రమాదేవికి స్వాగతం పలుకుతున్న కుంచపు వెంకటేషు తదితరులు

శేషయ్యగారిపల్లి తండాలో తాగునీటి సమస్యకు పరిష్కారం

- ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

ఓబులదేవరచెరువు, ఆగస్టు 21, ప్రభాతవార్త :

బోరుబావి నుంచి ఉప్పొంగుతున్న పాతాళగంగ

మండలంలోని శేషయ్యగారి పల్లి తండాలో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదురొ ంటున్న విషయాన్ని నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి తక్షణం స్పందించారు. ప్రజలు తాగు నీటికి ఇబ్బందిపడుతున్న విషయంపై ఆర్‌డబ్లుఎస్ అధికారులపై సీరియస్ అయ్యారు. యుద్ధప్రాతిపదికను కొత్తబోరు వేయించి తాగునీటి పరిష్కారం చూపాలని ఆదేశించారు. దీంతో నాయకుల సహకారంతో శేషయ్యగారిపల్లి తండాలో కొత్తబోరు తవ్వించి తాగునీటి సమస్యకు పరిష్కారం చూపారు. తాగునీటి సమస్యపై స్పందించి కొత్తబోరు వేయించి తాగునీటికష్టాలు తీర్చిన ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డికి గ్రామస్తులు ధన్యవాదాలు తెలియచేశారు.

ఘనంగా ఎస్వీఈఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ ఫౌండర్ కుర్లి సుజాత 3వ వర్ధంతి

- అమ్మ ఒడి వృద్ధాశ్రమంలో అన్నదానం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త

వృద్ధులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

ఎస్వీఈఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్ ఫౌండర్ కుర్లి సుజాత వర్ధంతిని అమ్మ ఒడి వృద్ధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. అంతకుముందు ఎస్వీఈఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్‌లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె కాలేజీకి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆ తర్వాత ఎస్కే యూనివర్సిటీలో ఉన్న అమ్మ ఒడి వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కరస్పాండెంట్ సతీష్ కుమార్, డైరెక్టర్ రేవంత్ యాదవ్, శ్రీ వెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ ప్రిన్సిపాల్ లక్ష్మినారాయణ, కాలేజీ అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు, కాలేజీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కల్లుమడిలో అక్రమ మద్యం పట్టివేత - ఎస్ఐ కె.ప్రసాద్

స్వాధీనం చేసుకున్న అక్రమ మద్యంతో పోలీసులు

శింగనమల, ఆగస్టు 21 ప్రభాతవార్త

మండల పరిధిలోని కల్లుమడి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు దాడి చేసి ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఐ కె.ప్రసాద్ తెలిపిన వివరాల మేరకు కల్లుమడి గ్రామానికి చెందిన గవ్వల మల్లికార్జున ప్రభుత్వం నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో తాను సిబ్బందితో కలిసి ఆ గ్రామంలో ఆకస్మిక దాడి నిర్వహించి నిందితుడి వద్ద నుంచి మొత్తం 8 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితునిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సీతారామాలయంలో అంకురార్పణ పూజలు

అంకురార్పణ పూజలు నిర్వహిస్తున్న వేదపండితులు

ఓబులదేవరచెరువు, ఆగస్టు 21, ప్రభాతవార్త :

మండలంలోని వేమారెడ్డిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీసీతారామాలయంలో శుక్రవారం అంకుర్పాణ పూజలు నిర్వహించారు. వేదపండితుడు మురళీస్వామి నేతృత్వంలో రుత్విక్కుల మంత్రోచ్చారణలతో తొలిరోజు గణాధిపతికి పూజల అనంతరం గోపూజ, గంగాభిషేకం, కంకణధారణ, అగ్నిహోత్రం, విష్ణుసహస్రనామార్చన పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ఇంటింటినుంచి ఫలపుష్పాలు, పసుపుకుంకుమలతో పూజలో పాల్గొని స్వామివారిని మొక్కుకున్నారు. పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందచేశారు. భక్తిపారవశ్యంలో గ్రామ ప్రజలు మునిగిపోవడంతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభసంతరించుకుంది. అనంతరం గ్రామస్తుల ఆధ్వర్యంలో అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఎస్సై మల్లికార్జునరెడ్డి సిబ్బందితో పాల్గొని స్వామివారిని దర్శించుకుని బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు. రెండు రోజుల పాటు శ్రీసీతారాముల ఆలయ ప్రారంభోత్సవ పూజ కార్యాక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియచేశారు. ఇందులో భాగంగా నేడు(శనివారం) ధ్వజంస్థంభ ప్రతిష్టాపన పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కనుక వేమారెడ్డిపల్లి పరిసర ప్రాంతాల ప్రజలు, భక్తులు శ్రీసీతారామాలయ ప్రారంభోత్సవ పూజా కార్యక్రమంలో పాల్గొని ఆ దేవుని కృపకు పాత్రులు కావాలని కోరారు.

CHANGE OF NAME

CHINNA GOWNIVANDLA SREE ARCHANA (Old Name) D/o DANDU RAMANJANEYULU Resident at D.No.6-2-481, Kovur Nagar, Ananthapuramu, Andhra Pradesh, INDIA. Hence, I have Changed My name to DANDU SREEARCHANA (New Name) henceforth, I will be known as DANDU SREEARCHANA (New Name)

ఏఈఈ నియామక పరీక్షల కోసం ఏర్పాట్లు ముమ్మరం

629 ఏఈఈ పోస్టులకు 1.05 లక్షల మంది అభ్యర్థులు

23 నుంచి 27 వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్ష

ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలోని 9 జిల్లాల్లో 34 పరీక్షా కేంద్రాలతో కలిపి మొత్తం 94

ఏపిఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్ లోతేటి వెల్లడి

ఏపీఎస్పీడీసీఎల్ సిఎండి శివశంకర్

అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 21 ప్రభాతవార్త

రాష్ట్ర విద్యుత్ సంస్థల్లో ఏఈఈ పోస్టుల నియామకాల్లో భాగంగా అభ్యర్థులకు నియామక పరీక్ష2026ను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఏపీట్రాన్స్‌కో, ఏపీజెన్కో, ఏపీఎస్పీడీసీఎల్, ఏపీఈఐడీసీఎల్, ఏపీసీపీడీసీఎల్ సంస్థల్లో 629 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పోస్టుల నియామకాలకై నిర్వహిస్తున్న ఈ పరీక్షకు 1,05,566 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. ఈనెల 23నుంచి 27వతేదీవరకు ఐదురోజులపాటు కంప్యూటర్ ఆధారితపరీక్ష (సిబిటి)ను నిర్వహించనున్నామని, ఏపీతో పాటు ఇతర రాష్ట్రాల్లో కలిపి మొత్తం 94 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ పరీక్షను పారదర్శకంగా నిర్వహించేందుకు వీలుగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టామని వివరించారు. మొత్తం 629 పోస్టుల్లో ఏపీ ట్రాన్స్ కో 200, ఏపీ ఈఐడీసీఎల్ -135, ఏపీఎస్పీడీసీఎల్ -134, ఏపీ జెన్కో 100, ఏపీసీపీడీసీఎల్ - 60 పోస్టులు ఉన్నాయని, ఎంపికైన అభ్యర్థులకు ప్రొబేషన్ కాలంలో నెలకు రూ.75,000 కన్సాలిడేటెడ్ వేతనం చెల్లించడం జరుగుతుందన్నారు. ప్రతి పరీక్ష ఉదయం 9:00 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు, మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు జరుగుతుందని వివరించారు.

సౌత్ జోన్ అండర్-23 మ్యాచ్‌లో సెంచురీల మోత

వీరారెడ్డి

అర్జున్ థెండుల్ కర్

మురారి

అనంతపురం సిటీ, ఆగస్టు 21 ప్రభాతవార్త

ఆర్డిటి క్రీడా మైదానం వేదికగా జరుగుతున్న ఏసిఏ సౌత్ జోన్ అండర్-23 క్రికెట్ మ్యాచ్‌లో శుక్రవాకం సెంచురీల మోత మోగింది. అనంతపురం-కడప జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో అనంతపురం బ్యాట్స్‌మెన్‌లు అర్జున్ థెండుల్‌కర్ 3 సిక్సులు, 13 ఫోర్లతో 177 పరుగులు సాధించగా, వీరారెడ్డి 4 సిక్సులు, 13 ఫోర్లతో 187 పరుగులను సాధించారు. కడప భౌలర్ ఆదిల్ హుస్సేన్ రెండు వికెట్లను తీశారు. అదే విధంగా చిత్తూరు-కర్నూలు జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో కర్నూలు బ్యాట్స్‌మెన్ మురారి ఉదయ్ ఒక సిక్సు, 19 ఫోర్లతో 118 పరుగులను సాధించారు. కర్నూలు బౌలర్ అక్షిత్‌రెడ్డి ఐదు వికెట్లు, సాయితేజా రెడ్డిలు ఐదు వికెట్లు సాధించారు. హోరాహోరీగా జరుగుతున్న మ్యాచ్‌లను ఏడిసిఏ కార్యదర్శి శ్రీధర్‌తోపాటు ఏసిఏ, ఏడిసిఏ ప్రతినిధులు పర్యవేక్షించారు.

వాసు యాదవ్‌పై అక్రమ కేసు అప్రజా స్వామికం

- ఎమ్మెల్యే బేబి శ్రీనివాస్ ప్రమాణానికి సిద్ధమా..?

- వైసిపి బిసి సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బిసి రమేష్ గౌడ్

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బిసి రమేష్ గౌడ్

అనంతపురం సిటీ, ఆగస్టు 21 ప్రభాతవార్త

రాష్ట్రంలో బిసిలను రాజకీయంగా ఎదుర్కొనలేక అక్రమ కేసులు బనాయిస్తున్నారని అందులో భాగంగానే తిరుపతి బిసి సెల్ నేత వాసు యాదవ్‌పై అక్రమ కేసు బనాయించారని వైసిపి బిసి సెల్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బిసి రమేష్‌గౌడ్ విమర్శించారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. తిరుపతి బిసి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ వాసు యాదవ్ తనపై దాడి చేశారని, తిరుపతి ఎమ్మెల్యే బేబి శ్రీనివాస్ కల్పిత కథలతో కేసు నమోదు చేయించారని విమర్శించారు. వాసు యాదవ్ దాడి చేసినట్లు సిసి పుటేజీ విజువల్స్ కానీ, ఒక్క ఆధారం కానీ ధమ్ముంటే ఎమ్మెల్యే శ్రీనివాస్ బయట పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. వాసు యాదవ్ ఎలాంటి తప్పు చేయలేదని కావాలనే అక్రమ కేసు పెట్టారని, అతని తల్లి రేణుకా యాదవ్ శ్రీవారి పాదాల సాక్షిగా ప్రమాణం చేసిందన్నారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ ధైర్యం ఉంటే, నిజాయితీ వుంటే తనపై దాడి చేశాడని, శ్రీనివారి పాదాల సాక్షిగా ప్రమాణం చేయడానికి సిద్ధమా అని ఆయన సవాల్ విసిరారు. రాష్ట్రంలో బిసి నేతపలై కక్షపూరితంగా కుట్రలతో అక్రమ కేసులు బనాయిస్తున్నారని, ఇప్పటికైనా వాటిని మానుకోక పోతే ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

టిడిపి హయాంలో బీసీలకు పెద్దపీట

- ఎంపి అంబికా, ఎమ్మెల్యే దగ్గుపాటి

అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

గుత్తి, ఆగస్టు 21 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ హయాంలో తెలుగుదేశం పార్టీ బలహీన వర్గాలకు ప్రాధాన్యతనిస్తూ రాజకీయపరంగా అవకాశాలు కల్పిస్తోందని ఎంపి అంబికా లక్ష్మినారాయణ, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్‌లు పేర్కొన్నారు. గవర్నర్‌కోటాలో జిల్లాలో వడ్డెరకులానికి చెందిన దళవాయి రమాదేవి శాసనమండలి సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా గుత్తికి వచ్చిన ఆమెకు పట్టణ శివార్లలో టిడిపి శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. అనంతరం ఎంపి అంబికా, ఎమ్మెల్యే దగ్గుపాటితో పాటు నూతన ఎమ్మెల్సీ రమాదేవిలు బాట సుంకులమ్మ దేవస్థానంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వడ్డెర్లకు సముచిత ప్రాధాన్యత కల్పించారని హర్షం వ్యక్తం చేశారు. పార్టీలో కష్టపడే ప్రతి ఒక్కరికి అధిష్టానం గుర్తింపు ఇస్తోందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా టిడిపి కార్యకర్తల హడావుడితో ఆ ప్రాంతం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షుడు వడ్డెర్ల మురళి, బసినేపల్లి సింగిల్ విండో మాజీ చైర్మన్ కరడికొండ సూరి, స్థానిక వడ్డెర్ల సంఘం నాయకులు లక్ష్మీదేవి, చిరంజీవి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

డీఎస్సీ విజేతల ఇళ్లకు వెళ్లిన మంత్రి సవితమ్మ..

మొదటిపేజీ తరువాయి... మాట్లాడుతూ కష్టపడి, ప్రతిభతో డీఎస్సీలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు ఎలాంటి నిరాధార ఆరోపణలకు భయపడాల్సిన అవసరం లేదన్నారు. కూటమి ప్రభుత్వం డీఎస్సీ విజేతలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయుడు ఆధ్వర్యంలో మెగా డీఎస్సీని అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించామని తెలిపారు. అభ్యర్థులు ఎలాంటి అపోహలకు భయాలకు గురికాకుండా ధైర్యంగా ఉండాలని సూచించారు. వారి కష్టానికి దక్కిన ఈ విజయం వారికి గర్వకారణమని, కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ వారికి అండగా ఉంటుందని మంత్రి సవితమ్మ భరోసా కల్పించారు.

అడవిలో ఆడబిడ్డ... నేను ఏ పాపం చేశానమ్మ..?

మనుషుల్లో మానవత్వం కరువైంది

గొర్ల కాపరి శిశువును చేరదీసి పోలీసులకు సమాచారం

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆడ శిశువు

ఆత్మకూరు ఆగస్టు 21 ప్రభాతవార్త

మహిళలను భూ మాతగా గౌరవించే నేటి సమాజంలో మహిళల్లో మానవత్వం మంట గెలిచెలా కన్నతల్లి కర్కశంగా మారడంతో అభం శుభం మెరుగని ఆడ శిశువు అడవుల పాలైన సంఘటన ఆత్మకూరు మండలం పంపనూరు సమీపాన చోటు చేసుకుంది మండల పరిధిలోని పంపనూరు గ్రామంలో ఉన్న పార్క్ సమీపాన అడవిలో ఆడ శిశువు వదిలేసి వెళ్లారు.శిశువు ఏడుపు వినిపించిడంతో ఆ సమీపాన ఉన్న గొర్ల కాపరి శిశు వద్దకు వెళ్లి గుర్తు తెలియని వ్యక్తులు వదిలేసి వెళ్లారని గ్రహించి ఆడ శిశువును చెరదీశారు. వెంటనే ఆత్మకూరు పోలీసులకు సమాచారం అందించి శిశువును అప్పగించారు. హుటాహుటిన ఆడ శిశువును ఆత్మకూరు ఆరోగ్య కేంద్రం కు తరలించి చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు శిశువుకు అవసరమైన వైద్యం సంరక్షణ తదుపరి చర్యలను సంబంధిత అధికారులు చేపట్టారు. అనంతరం చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బందికి శిశువును సురక్షితంగా అప్పగించారు.

మంత్రి నారా లోకేష్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ జగదీష్

పర్యటన స్థలాన్ని పరిశీలిస్తున్న ఎస్పీ జగదీష్

కనేకల్లు ఆగస్టు 21 ప్రభాతవార్త

ఈ నెల 25న కనేకల్లు మండలంలో రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు పర్యటించనున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ తో కలిసి పర్యటన ఏర్పాట్లను ప్రభుత్వ విప్, రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులు పర్యవేక్షించారు. మంత్రి పర్యటన విజయవంతంగా సాగేందుకు భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై పోలీసు అధికారులతో సమీక్షించారు.పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేసి, విజయవంతం చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు .ఈ కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతరెడ్డి , అనంతపురం జిల్లా పార్లమెంట్ ఉపాధ్యక్షులు లాలెప్ప గారు, కణేకల్ మండలం కన్వీనర్ . వన్నారెడ్డి , క్లస్టర్ ఇంచార్జ్ ఆనందరాజులు , గరికపాటి బసవరాజు గారు, ఆది , సుదర్శన్ చాంద్ బాషా , బిటి రమేష్ ముజ్జు తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు

మెగా యూత్ ఫోర్స్ ద్వారా విస్తృత సేవలు

రాయలసీమ అధ్యక్షులు చక్రవర్తి

రాయలసీమ అధ్యక్షులు చక్రవర్తి, వేడుకల్లో కేక్‌కట్ చేస్తున్న చక్రవర్తి తదితరులు

హిందూపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త

మెగాస్టార్ చిరంజీవి, మెగా కుటుంబం అడుగుజాడల్లో నడుస్తూ మెగా యూత్ ఫోర్స్ వేదికగా మరింత విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు రాయలసీమ కన్వీనర్ చక్రవర్తి(చక్రి) వెల్లడించారు. శనివారం చిరంజీవి జన్మదినం సందర్భంగా పెద్ద ఎత్తున హిందూపురంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మీడియాకు తెలిపారు. స్థానిక అమృత్ మహల్ లో శంకర్ దాదా ఎంబిబిఎస్ చిత్రం ప్రదర్శన ఉంటుందని తదుపరి పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. యువత కు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడమే లక్ష్యంగా మెగా యూత్ ఫోర్స్ ఆవిర్భావం జరిగిందని గౌరవ అధ్యక్షురాలు కొణిదెల సుస్మిత, జాతీయ అధ్యక్షులు ఏడిద బాబి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తామని చెప్పారు. మెగాస్టార్ చిరంజీవి, పవర్ స్టార్, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వరుణ్ తేజ్, మొదలగు హీరోలతో పాటు కాబోయే హీరో అకిరా నందన్ వరకు మెగా సినిమాల విడుదల తదుపరి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు మెగా యూత్ ఫోర్స్ ఎక్కడ రాజీ పడబోదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. మరోవైపు మెగా ఫ్యామిలీ చేస్తున్న సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని తాము కూడా మరిన్ని చారిటీ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. సోషల్ మీడియా వేదికగా ఎవరైనా మెగా కుటుంబంపై దుష్ప్రచారం చేస్తే ప్రజాస్వామ్య పద్ధతిలో వారికి తగిన విధంగా బదులిస్తామని, వెనకడుగు వేసే ప్రసక్తే లేదని అన్నారు. మెగా కుటుంబ ప్రతిష్టను మరింత పెంచే విధంగా ఈ కమిటీ పని చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఇంటిలో కూడా మెగా అభిమానులు ఉన్నారని, వారికి ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకొస్తే అండగా ఉంటామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

కుస్తీ పోటీల్లో ధర్మవరం విద్యార్థినికి గోల్డ్ మెడల్

- 49 కేజీల విభాగంలో రాష్ట్రస్థాయి ప్రతిభ.. - బాస్కెట్‌బాల్‌లోనూ సత్తా

కిరణ్మయికి స్వీట్లు తినిపిస్తున్న కుటుంబ సభ్యులు

కప్‌తో ధర్మవరం విద్యార్థిని గుంజేపల్లి కిరణ్మయి

ధర్మవరం,ఆగస్టు 21 ప్రభాతవార్త

రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో ధర్మవరం విద్యార్థిని గుంజేపల్లి కిరణ్మయి సత్తాచాటి గోల్డ్ మెడల్‌తో పాటు కప్‌ను కైవసం చేసుకుంది. అనకాపల్లిలో ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన కుస్తీ పోటీల్లో 49 కేజీల వెయిట్ కేటగిరీలో కిరణ్మయి ప్రథమస్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. ప్రస్తుతం కిరణ్మయి తిరుపతిలోని పద్మావతి జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతోంది. చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరుస్తున్న ఆమె కుస్తీతో పాటు బాస్కెట్‌బాల్ క్రీడలోనూ రాణిస్తోంది. కిరణ్మయి గోల్డ్ మెడల్ సాధించడంతో శుక్రవారం పట్టణంలోని పీఆర్టీ వీధిలోని ఆమె నివాసంలో తల్లిదండ్రులు కవిత, వెంకటనారాయణలు స్వీట్లు తినిపించి అభినందించారు. ఈ సందర్భంగా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ప్రతినిధులు శెట్టిపి జయచంద్రారెడ్డి, హిదయ్‌తుల్లా తదితరులు కిరణ్మయిని అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

అధికారిక లాంచనాలతో కానిస్టేబుల్ మల్లికార్జున అంత్యక్రియలు

- అశ్రునయనాలతో కానిస్టేబుల్ చిరుతల మల్లికార్జున నివాళులు అర్పించిన ప్రజలు - శోక సంద్రంలో రాప్తాడు

అధికారిక లాంచనాలతో కానిస్టేబుల్ మల్లికార్జున అంత్యక్రియలు

అంత్యక్రియలో పాల్గొన్న ప్రజలు

రాప్తాడు ఆగస్టు 21 ప్రభాతవార్త

క్రైమ్ పార్టీ ధర్మవరంలో పోలీస్ కానిస్టేబుల్ చిరుతల మల్లికార్జున అంత్యక్రియలు శుక్రవారం మధ్యాహ్నం ఆయన స్వగ్రామం రాప్తాడులో పోలీసు లాంఛనాలతో ఘనంగా నిర్వహించారు. రాప్తాడులో కానిస్టేబుల్ చిరుతల మల్లికార్జున మృతితో రాప్తాడు శోక సంద్రంలో మునిగిపోయింది. వివరాల్లోకి వెళితే...మండల పరిధిలోని రామినేపల్లి సమీపంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో 2009 బ్యాచ్ కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ చిరుతల మల్లికార్జున (39) మృతి చెందాడు. రామగిరి పోలీస్ స్టేషన్లో రెగ్యులర్గా విధులు నిర్వహిస్తున్న ఆయన ప్రస్తుతం డిప్యూటేషన్ పై ధర్మవరంలో క్రైమ్ పార్టీలో విధులు నిర్వహిస్తున్నాడు. విధులకు ద్విచక్ర వాహనంలో వెళుతుండగా రాప్తాడు మండలం లోని రామినేపల్లి సమీపంలో 44వ జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో రోడ్డు ప్రమాదానికి గురై అక్కడికక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మల్లికార్జున మృతదేహానికి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించడంతో శుక్రవారం మధ్యాహ్నం రాప్తాడులో పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. చిరుతల



కానిస్టేబుల్ మల్లికార్జున పార్థివదేహం

మల్లికార్జున మృతదేహానికి వైఎస్సార్సీపీ, టిడిపి, సిపిఐ, సిపిఎం, బిజెపి తదితర పలువురు రాజకీయ పార్టీల నాయకులు స్నేహితులు, కుటుంబ సభ్యులు అశ్రునయనాలతో నివాళులర్పించారు. అంతిమ యాత్రలో వందల సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. చిరుతల మల్లికార్జున భార్య నిర్మల చెన్నెకొత్తపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ (వ్యాయామ ఉపాధ్యాయురాలు) గా విధులు నిర్వహిస్తోంది. గురువారం ఆమె డ్యూటీ కి వెళ్లారు. ఆమె డ్యూటీ ముగించుకొని ఇంటికి వస్తున్న సమయంలో మల్లికార్జున ఆమెకు కాల్ చేశాడు. తాను డ్యూటీకి వెళ్తున్నానని కుమారుడు చిరుతల త్రివేద్ ను బాగా చూసుకోవాలని చెప్పి డ్యూటీ కి బయలుదేరాడు. డ్యూటీ కి బయలుదేరిన 10 నిమిషాల్లోనే మీ భర్త రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడని పోలీసులు నిర్మలకు ఫోన్ చేయడంతో ఆమె అక్కడి కక్కడే కూలిపోయింది. డ్యూటీ కి వెళ్తున్నానని చెప్పిన భర్త పది నిమిషాల్లోనే మృతి చెందడంతో నిర్మల రోదనకు అంతు లేకుండా పోయింది. ఉన్న ఒక్కగానొక్క కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో తల్లిదండ్రులు, అక్కాచెల్లెళ్లు బోరున కులపించారు. అంత్యక్రియల్లో పాల్గొన్న మల్లికార్జున కుమారుడు చిరుతల త్రివేద్ ను చూస్తూ పలువురు కన్నీరు పెట్టారు.

..నివాళులర్పించిన రాప్తాడు, రామగిరి సీఐలు..

ధర్మవరం క్రైమ్ పార్టీలో పోలీస్ కానిస్టేబుల్ చిరుతల మల్లికార్జున మృతదేహానికి రాప్తాడు, రామగిరి సిఐలు వెంకటేశులు, వలి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇది ఊహించని దుర్ఘటన అని, మల్లికార్జున కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటామని భరోసానిచ్చారు. రిజర్వ్ ఇన్స్పెక్టర్ వలి ఆధ్వర్యంలో పోలీస్ బలగాలు గాలిలోకి కాల్పులు జరిపి (గన్ సెల్యూట్) సంపూర్ణ అధికారిక లాంచనాలతో అంత్యక్రియలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి వెంట పోలీస్ అధికారుల సంగం అడహాక్ కమిటీ సభ్యులు సూర్యకుమార్, హరినాథ్, లక్ష్మీనారాయణ, శివప్రసాదులు ఉన్నారు.

ప్రజా వైద్యుడు కీ.శే.డాక్టర్ కె.కొండయ్యకి వాకర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆత్మీయ ఘన నివాళి

ఆర్ట్స్ కాలేజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దివంగత డాక్టర్ రంగయ్యకు ఘనంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్న వాకర్స్

అనంతపురం, ఆగస్టు 21 ప్రభాతవార్త బ్యూరో

ప్రజా వైద్యుడు, నిగర్వి, నిరాడంబరుడు, కామ్రేడ్ డాక్టర్ కె.కొండయ్య 11.08.2026 తేదిన ఆకస్మికంగా మరణించి కీర్తి శేషులు అయ్యారు. ఈ సందర్భంగా ఐటీసి స్టేడియం గ్రౌండ్, ఆర్ట్స్ కాలేజీ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాకర్స్ సభ్యుడైన కీ.శే.డాక్టర్ కె.కొండయ్యకి వాకర్స్ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, ప్రజా సంఘాలు, సిపిఎం, సిపిఐ నాయకులు, బందు మిత్రులు ఘనంగా ఆత్మీయ ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పిటిసి స్టేడియం వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఇంజనీర్ సుధాకర్ బాబు మాట్లాడుతూ.. ప్రజా వైద్యుడు, మానవతావాది డాక్టర్ కొండయ్య ప్రజలకు, ప్రజా సంఘాలకు చేసిన సేవలు కొనియాడారు. నగరంలో మీనాక్షమ్మ ఫౌండేషన్ వారు నిర్వహించుచున్న అంద బాలికల ఆశ్రమానికి మానవతా దృక్పతంతో సహాయంగా 11లక్షలు ఇవ్వడము, ఎంతోమంది పేద విద్యార్థులకు చదువు కొనడానికి సహాయం చేయడం, ప్రజా సంఘాలకు విరాళాలు ఇవ్వడం డాక్టర్ పెద్ద మనసుకు నిర్వచనం అని తెలిపారు. డాక్టర్ ఇంకా 15 సంవత్సరాలు ఉండుంటే ప్రజలకు చాలా ఉపయోగకరం ఉండేది అని తెలిపారు. పేదలపాలిటి పెన్నిధిగా, ప్రజల ఆరోగ్య సంరక్షణ దృష్టిలో వుంచుకొని సామాజిక సేవకుడిగా విస్తృత సేవలందించిన డాక్టర్ మరణం తీరని లోటని కార్యక్రమంలో పాల్గొన్న యస్.కె.యు విశ్రాంత ప్రొఫెసర్, మాజీ రిజిస్ట్రార్ డాక్టర్ సుధాకర్ బాబు, సిపిఎం నాయకుడు రామిరెడ్డి,ప్రజా ఆరోగ్య వేదిక శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, మిత్రులు ప్రొఫెసర్ మురళీమోహన్, ప్రిన్సిపాల్ కోగటం ప్రభాకరరెడ్డి, వాకర్స్ సభ్యులు సుంకు రమేష్, సత్యారామ్, ప్రభాకర్, రాజా, నాగేశ్వరరెడ్డి, మారుతీ నాయుడు, సిపిఐ పార్టీ సభ్యులు, వివిధ ప్రజా సంఘాల కార్యకర్తలు, నగర వైద్యులు పేర్కొన్నారు. బందు మిత్రులు మాట్లాడుతూ డాక్టర్ కొండయ్య గారు వైద్య రంగంలో ప్రజలకు, వివిధ ప్రజా సంఘాలకు, ప్రభుత్వ హాస్పిటల్‌కు, ఆర్‌డిటి సంస్థకు చేసిన సేవలను కొనియాడారు. ఐదు నిముషాలు మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు.